క్లుప్తంగా

నీట్ పరీక్షకు 122 మంది హాజరు



నవోదయ విద్యాలయలో నీట్ పరీక్షకు హాజరైన అభ్యర్థులు

యానాం: పట్టణంలోని నవోదయ విద్యాలయలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్షకు 122 మంది అభ్యర్థులు హాజరైనట్లు నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ కోఆర్డినేటర్ టీవీఎస్ ప్రకాశరావు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకూ పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్పీ రాజశేఖరన్ ఆధ్వర్యంలో ఎస్ఐలు శేరు నూకరాజు, జిల్లెల్ల ప్రభాకర్ బందోబస్తు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు



కామనగరువు వద్ద ప్రమాద దృశ్యం

అమలాపురం రూరల్: మండలంలోని కామనగరువు ఆమని ఆటో మొబైల్స్ సమీపంలో 216 జాతీయ రహదారిపై ఆదివారం రెండు మోటార్ సైకిళ్లు ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుల్ని 108 అంబులెన్స్‌లో స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో చిందాడగరువు గ్రామానికి చెందిన వాకపల్లి ఏసు గాయపడ్డారు. మరో ముగ్గురి వివరాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న తాలుకా పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా మాతృ పూజోత్సవం

మామిడికుదురు: స్థానిక రుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయం ప్రాంగణంలో ఆదివారం మాతృ పూజోత్సవం జరిగింది. బాల వికాస్ చిన్నారులు తమ తల్లుల పాదాలు కడిగి మాతృ పూజోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా జరిపించారు. 45 మంది బాల వికాస్ చిన్నారులు, 29 మంది మాతృమూర్తులు, నలుగురు బాల వికాస్ గురువులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు పోటీలు నిర్వహించి వాటిలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులు అందించారు.

బాధితుడికి ఆర్థిక సాయం

రావులపాలెం: అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడి వైద్యానికి స్థానిక కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులు శనివారం రూ.15 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెం గ్రామానికి చెందిన గిద్దా నవీన్ వెంకట్ మునేశ్వర్ వయస్సు ఏడేళ్లు. బ్రెయిన్‌కి రక్తం సరఫరా అయ్యే నరాలు బ్లాక్ కావడంతో చేయి, కాలు పడిపోయాయి. ఈ బాలుడికి తలలో రెండు ఆపరేషన్లు చేయాలి. దానికి రూ. పది లక్షలు వరకు ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పారు. అంత ఆర్థిక స్తోమత లేని బాలుడి కుటుంబ సభ్యులు స్థానిక కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులను సాయం కోరారు. దీంతో రావులపాలెంలో నవీన్ పెద్ద నాన్న వీరబాబుకి సంస్థ సభ్యులు చేతుల మీదుగా రూ.15 వేల నగదు ఆర్థిక సాయంగా అందజేశారు.

తలుపు తట్టి.. నాడి పట్టి..

- ఫ్యామిలీ డాక్టర్‌తో గ్రామీణులకు మెరుగైన వైద్యం
- ప్రజల ఇంటికే వచ్చి సేవలందిస్తున్న వైద్యులు



ఇంటి వద్దే వైద్యం అందిస్తున్న వైద్యులు

ఉప్పలగుప్తం: గత టీడీపీ ప్రభుత్వంలో పీహెచ్‌సీల్లో సరైన వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో లేక ప్రజలు సతమతమయ్యేవారు. ఉదయం ఆసుపత్రికి వెళితే డాక్టర్ ఓపీ చూసేంత వరకూ వేచి ఉండి విసుగు చెందేవారు. దీంతో చిన్న చిన్న రోగాలకు సైతం ప్రైవేటు ఆసుపత్రుల బాట పట్టి వేలాదిగా ఖర్చు చేయాల్సిన దుస్థితి ఎదురయ్యేది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైద్యరంగానికి అధిక ప్రాధాన్యమిచ్చింది. దాంట్లో భాగంగానే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ విధానంలో అనారోగ్యంతో అవస్థలు పడుతున్న రోగి ఇంటి వద్దకే వైద్యులొచ్చి సేవలందిస్తుండడంతో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది.

ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా నెలకు రెండు పర్యాయాలు వైద్యులు గ్రామాల్లో పర్యటించి 14 రకాల వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులను అందిస్తున్నారు. గ్రామాల్లో ప్రతి రెండు వేల మంది జనాభాకు ఒక వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ఏర్పాటు చేసి, ప్రతి క్లినిక్‌లో రోజూ ప్రజలకు అందుబాటులో ఉండేలా మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లను(ఎంఎల్‌హెచ్‌పీ) నియమించారు. ప్రభుత్వం ప్రతి పీహెచ్‌సీకు ఇద్దరు డాక్టర్లను నియమించింది. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ఒక వైద్యుడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకూ గ్రామాల్లో ఓపీని చూసి ప్రజలకు అవసరమైన మందులను ఉచితంగా ఇస్తున్నారు. మధ్యాహ్నం గ్రామాల్లో ఇంటి నుంచి బయటకు రాలేని వృద్ధులను, గర్భిణులను, వికలాంగులను గుర్తించి వారి ఇంటి వద్దకే వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు. దీంతో ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లే ఖర్చులు, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద ఇబ్బందులు తప్పాయని గ్రామాల్లో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ సాయం మరువలేను



నా వయసు 75. గత కొన్నేళ్లుగా ఆరోగ్యం సహకరించడం లేదు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి చూపించుకునే స్తోమత లేదు. టీడీపీ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే డాక్టర్ కోసం రోజంతా పడిగాపులు కాయాల్సి వచ్చేది. జగన్ ప్రభుత్వం వచ్చాక డాక్టర్లు, ఆశాలు ఇంటికి వచ్చి మరీ నా బాగోగులు తెలుసుకుని మందులిస్తున్నారు. ప్రభుత్వ సాయం మరవలేను.

– గుత్తాల వీరమ్మ, వానపల్లిపాలెం, ఉప్పలగుప్తం మండలం

మెరుగైన వైద్య సేవలందుతున్నాయి



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరికీ మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. మా గ్రామానికి 104 వాహనం పంపించి అందరికీ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులిస్తున్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో మంచంపై లేవలేని రోగులను సైతం గుర్తించి ఇంటి వద్దకే వచ్చి వైద్యం చేస్తున్నారు.

– వానపల్ల దుర్గాలక్ష్మి, దేవగుప్తం, అల్లవరం మండలం

ఎముకల సంరక్షణ బాధ్యత మనదే



డాక్టర్ రమణకుమార్‌ను మెమెంటోతో సత్కరిస్తున్న క్లబ్ అధ్యక్షుడు సత్యవరప్రసాద్

అమలాపురం రూరల్: ఎముకల ఎదుగుదల 30 ఏళ్ల వరకూ ఉంటుందని తరువాత వాటిని సంరక్షణ బాధ్యత మనదేనని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ కొప్పినీడి వెంకటరమణ కుమార్ అన్నారు. వాకర్స్ హెల్త్ క్లబ్ జనరల్ బాడీ సమావేశం క్లబ్ అధ్యక్షుడు బోణం సత్యవర ప్రసాద్ అధ్యక్షతన ఎస్‌కేబీఆర్ కాలేజీలో ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటరమణ కుమార్ ఎముకల బలహీనత గురించి, ఎముకలను ఎలా దృఢంగా ఉంచుకోవాలో వివరించారు. అనంతరం ఆయనను సత్కరించారు. కార్యక్రమానికి ఎలెక్ట్ గవర్నర్ సప్పా నాగేశ్వరావు, ప్రొఫెసర్ గోకరకొండ నాగేంద్ర, సెక్రటరీ వలవల నాయుడు, పచ్చిగోళ్ల రాజా, పచ్చిగోళ్ల శ్రీను, నూకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న హయాంలోనే మత్స్యకారులకు మేలు



గాడిమొగలో ఎమ్మెల్యే పొన్నాడకు గజమాల వేస్తున్న నాయకులు



చిన్నారిని ఎత్తుకున్న ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పొన్నాడ
- బ్రహ్మరథం పట్టిన యువత, మహిళలు

తాళ్లరేవు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే మత్స్యకారులకు అన్ని విధాలా మేలు జరిగిందని ముమ్మిడివరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన గాడిమొగ గ్రామ పంచాయతీలోని గాడిమొగ, పెదవలసల, లక్ష్మీపతిపురం, చినవలసల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ఆలయాల్లో పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే పొన్నాడకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూలు జల్లుతూ, మహిళలు హారతులిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. పలుచోట్ల గజమాలతో పొన్నాడను సత్కరించారు. యువత పొన్నాడ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ 2009 నుంచి మీరు చూపిస్తున్న ఆదరాభిమానాలకు ఎన్ని జన్మలెత్తినా రుణం తీర్చుకోలేనన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఆగిపోయిన నష్ట పరిహారంతో పాటు ఐదు విడతలుగా ఓఎన్జీసీ నష్ట పరిహారాన్ని అందించినట్లు తెలిపారు. వచ్చే జులై నెలలో ఆరో విడత పరిహారం అందజేస్తామన్నారు. కొంత మంది నాయకులు తాను ఇచ్చిన పదవులను అనుభవించి, లబ్ధి పొంది ఇప్పుడు పార్టీకి నమ్మక ద్రోహం చేస్తున్నారని చెప్పారు. గ్రామాల్లో గొడవలు సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తుంటారని, అవేమీ పట్టించుకోకుండా సంయమనం పాటించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్, పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దడాల జగదీశ్వరరావు, కొక్కిలిగడ్డ లోకేష్, వైదాడి ధర్మారావు, అంకాడి అంజిబాబు, మల్లాడి భైరవమూర్తి, రేకాడి నరసింహమూర్తి, చెక్కా కామేశ్వరరావు, అప్పారావు, ధనంజయ, పోతాబత్తుల నూకరాజు, లంకే రాముడు, అరదాడి అన్నవరం, పెస్సింగి వీర ప్రసాద్, కొపనాతి నాగరాజు, వైదాడి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే సీఎం జగన్ లక్ష్యం



రెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి విశ్వరూప్

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- ఎన్నికల ప్రచారంలో ప్రజల నీరాజనం



సమనసలో ప్రచార వాహనం పైనుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి విశ్వరూప్

అమలాపురం రూరల్: పేదల ఆర్థికాభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పినిపే విశ్వరూప్ అన్నారు. ఆదివారం ఆయన అమలాపురం రూరల్ మండలం రెడ్డిపల్లి, సవరప్పాలెం, సమనస, రంగాపురంతో పాటు ఉప్పలగుప్తం మండలం విలసవిల్లిల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. మహిళలు ఇంటింటా మంగళ హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌కే సాధ్యమన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేశారన్నారు. నూతన మ్యానిఫెస్టోలో సైతం పేద, మధ్యతరగతి వర్గాల సంక్షేమానికి ఆయన ప్రాధాన్యమిచ్చారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించాలని చెప్పారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, మండల పార్టీ అధ్యక్షుడు బొంతు గోవిందశెట్టి, సర్పంచ్‌లు కరాటం ప్రసన్నలక్ష్మి, సలాది ఊర్మిళ, సొసైటీ అధ్యక్షుడు మామిళ్ల రాజారావు, సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్ కుడుపూడి వెంకటేశ్వరబాబు, కర్రెళ్ల రమేష్ బాబు, ఎంపీటీసీలు ఉడుం రామకృష్ణ, మొసలి స్పర్జన్‌రాజు, మామిళ్లపల్లి ఫణికుమార్, సత్తి వెంకటేశ్వరరావు, సత్తి శ్రీను, మామిళ్లపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



అమలాపురంలో ఓటేసేందుకు క్యూలో నిలుచున్న ఉద్యోగులు



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా

అమలాపురం టౌన్: అమలాపురం నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ప్రశాంతంగా జరిగింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సిబ్బంది ఈ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 1,715 ఓట్లు ఉండగా 1338 మంది అంటే 72.02 శాతం మేర ఓటింగ్ నమోదైంది.

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటరును జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సందర్శించి పర్యవేక్షించారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, టీడీపీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావులు సెంటరును సందర్శించి ఓటింగ్ ప్రక్రియను దూరంగా ఉండి పరిశీలించారు. అమలాపురం డీఎస్పీ ఎం.మహేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణ సీఐ కె.క్రిస్టోఫర్ పర్యవేక్షణలో పట్టణ ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలతో బందోబస్తు నిర్వహించారు.

ముమ్మిడివరంలో..

ముమ్మిడివరం: స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రంలో ఆదివారం 656 ఓట్లు పోలయ్యాయి. ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మొత్తంగా 1,534 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు దరఖాస్తు చేసుకోగా ఆదివారం 42.76 శాతం ఓటింగ్ నమోదైంది. మిగిలినవారు 6, 7 తేదీల్లోనూ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేయొచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ మూడు రోజుల్లో ఓట్లు వినియోగించుకోని వారు ఈ నెల 8న నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఓటు వేయొచ్చన్నారు.

వైఎస్సార్ సీపీలో శెట్టిబలిజలకు పెద్దపీట



ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పొన్నాడ, పితాని బాలకృష్ణ తదితరులు




సమావేశానికి హాజరైన శెట్టిబలిజలు

- ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
- ముమ్మిడివరంలో శెట్టిబలిజల ఆత్మీయ సమావేశం

ముమ్మిడివరం: వైఎస్సార్ సీపీలో శెట్టిబలిజ సామాజిక వర్గానికి అన్ని రంగాల్లోనూ సముచిత స్థానం కల్పించామని ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ పేర్కొన్నారు. ముమ్మిడివరం ఎయిమ్స్ కాలేజి పక్కన ఉన్న లేఅవుట్‌లో ఆదివారం జరిగిన శెట్టిబలిజల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరు శెట్టిబలిజ నేతలకు రాజ్యసభ సీటు ఇచ్చి చట్టసభలకు పంపించడంతో పాటు ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ల పదవులు ఇచ్చారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా ఉండి తనను గెలిపించడంతో పాటు జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో శెట్టిబలిజలకు ఏ రాజకీయ పార్టీ ఇవ్వని ప్రాధాన్యం వైఎస్సార్ సీపీ ఇచ్చిందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో రెండు ఎంపీ స్థానాలు, నాలుగు ఎమ్మెల్యే స్థానాలు శెట్టిబలిజలకు కేటాయించారని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్, పితాని బాలకృష్ణలను గజమాలతో సత్కరించారు. సమావేశంలో ముమ్మిడివరం జెడ్పీటీసీ సభ్యుడు కుడిపూడి శంకరరావు, ముమ్మిడివరం, కాట్రేనికోన వైస్ ఎంపీపీలు మట్టపర్తి సురేష్, సానబోయిన నాగేశ్వరరావు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ రెడ్డి హేమసుందరి, రెడ్డి శివన్నారాయణ, సానబోయిన మల్లిఖార్జునరావు, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి అప్పారావు, కౌన్సిలర్లు బొంతు సత్యశ్రీనివాస్, చెల్లుబోయిన శ్రీనివాసరావు, వాసంశెట్టి దుర్గ, సర్పంచ్‌లు గుత్తుల కల్యాణి, మట్టపర్తి సత్యనారాయణ, బొక్కా బ్రహ్మయ్య, సంసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం సాధ్యం



అమలాపురంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మంత్రి విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్



ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న మంత్రి విశ్వరూప్ సతీమణి బేబీ మీనాక్షి



కోడూరుపాడులో క్యాంపెయిన్ నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



ఐ.పోలవరంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వైఎస్సార్ సీపీ శ్రేణుల విస్తృత ప్రచారం

అమలాపురం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని, అందుకే ఆయనను మళ్లీ గెలిపించుకుందామని మంత్రి పినిపే విశ్వరూప్ సతీమణి బేబీ మీనాక్షి, తనయుడు డాక్టర్ శ్రీకాంత్ తమ ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు వివరించారు. అమలాపురం పట్టణంలోని 12వ వార్డులో బేబీ మీనాక్షి, 22వ వార్డులో డాక్టర్ శ్రీకాంత్ ఆదివారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, కౌన్సిలర్లు కట్టోజు సన్యాసయ్యదాసు, గొవ్వాల రాజేష్, మాజీ కౌన్సిలర్ గొవ్వాల శ్రీదేవి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, వంటెద్దు వెంకన్నాయుడు, ఉండ్రు వెంకటేష్, తోట శ్రీను, కల్వకొలను ఉమ, మంగళంపల్లి ప్రదీప్, కత్రి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా జగన్ కోసం సిద్ధం

అల్లవరం: సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నకు మద్దతుగా నిలిచేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులంతా ఊరూరా క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. గోడితిప్పలో వైఎస్ ఎంపీపీ వడ్డి గంగ, బెండమూర్లంకలో వైఎస్ ఎంపీపీ ముత్యాల రామకృష్ణ, కోడూరుపాడులో ఎంపీటీసీ గుబ్బల రంగనాథస్వామి, గూడాలలో ముత్తాబత్తుల సంతోష్, ఎస్.పల్లిపాలెంలో సర్పంచ్ కొల్లు వెంకటరమణల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై క్యాంపెయిన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరమట శ్రీను, జేమ్స్‌రాజు, యాళ్ల మామాజీ, రేవు సుందరరావు, జల్లి శ్రీను, నెల్లి శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేయాలి

ఐ.పోలవరం: ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా పొన్నాడ వెంకట సతీష్‌కుమార్‌ను, ఎంపీగా రాపాక వరప్రసాద్‌ను గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. మండలంలోని కొమరగిరి, ఐ.పోలవరం, జి.మూలపొలం, జి.వేమవరం, టి.కొత్తపల్లి, కేశనకుర్రు తదితర గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో దంతులూరి రాఘవరాజు, పిన్నంరాజు వెంకటపతిరాజు, ఇందుకూరి రంగరాజు, ఏలూరి ఆదినారాయణ, సఖిలే వెంకటేశ్వరావు, మెకా రవి, ఆకుమర్తి కృష్ణ, నందిని, తేజ నిర్మల, లోవ కుమారి, తోట మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు మద్దతివ్వాలి

ఉప్పలగుప్తం: ఇంటింటికీ మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ మద్దతుగా నిలవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు కోరారు. మండలంలోని చల్లపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా పినిపే విశ్వరూప్‌ను, ఎంపీగా రాపాక వరప్రసాద్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కుంచే రమణారావు, మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజు, సొసైటీ అధ్యక్షుడు దంగేటి దొరబాబు, యువజన విభాగం మండల అధ్యక్షుడు ఓగూరి విజయ్‌కుమార్, భోగిశెట్టి నరసింగరావు, కుసుమే వెంకన్న, సుంకర చిన్నా తదితరులు పాల్గొన్నారు.



చల్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కొత్తపేట యోగా విద్యార్థుల మానవత్వం



అమలాపురంలో రక్తదానం చేస్తున్న యోగా విద్యార్థులతో శ్రీనివాస్

కొత్తపేట: వివిధ వ్యాధులతో బాధపడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన ఆరుగురికి కొత్తపేట వివేకానంద యోగా ఆశ్రమం, హనుమాన్ వ్యాయామ కళాశాల నిర్వాహకుడు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ విద్యార్థులు 14 మంది రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ రక్తం అవసరమైన వారి బంధువులు యోగా మాస్టర్ ఆకుల శ్రీనివాస్‌ను ఆశ్రయించగా రక్తదాతలు పి.దుర్గ, ఎం.నవీన్, ఎల్.పవన్, కె.సుధీర్, ఎ.శ్రీను, ఎన్.పవన్, ఎస్.కార్తిక్, పి.వెంకన్న, ఎం.దుర్గాప్రసాద్, ఎం.మాధవన్, పి.ఏసురత్నం, ఎ.చంటి, పి.బాబి, కె.దుర్గ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయా రోగుల బంధువులు శ్రీనివాస్‌కు, రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.